# పచ్చి నిజం

"నగ్నసత్యం"



"ఎలా ఉంది దగ్గు?" అన్నాడు డాక్టర్ జగన్నాథం స్టెతస్కోపు చెవుల్లో పెట్టుకుంటూ.

"అలానే ఉంటోందండి - కఫం కూడా ఎక్కువగా ఉన్నట్టుంది" అంది సుందరమ్మ. వెనక్కు తిరుగుతూ.

ఆమె వీపుమీద స్టెతస్కోపు నాలుగైదు చోట్ల నొక్కిపెట్టి చూశాడు.

"ఏదీ ఊపిరి గట్టిగా తియ్యండి."

"ఆమె బరువుగా నిట్టూర్చింది.

"ఇటు తిరగండి."

ఆమె తిరిగింది అతని వైపు.

"పడుకోండి."

ఆమె వెల్లకిలా పడుకుంది. అతని ముఖంలోకి చూస్తూ,

పడుకున్నప్పుడు ఆమె పైట తొలగిపోయింది. ఎత్తైనవక్షస్థలం ఎగిరిపడుతుంది. ఆమె పైట సర్దుకోలేదు

జగన్నాథం ఆమె గుండెలమీద స్టెతస్కోపు పెట్టి నొక్కుతూ చూస్తున్నాడు. ఆమె ముఖంలోకి చూస్తూ ఆ చేతిని యింకొంచెం లోనికి పోనిచ్చి నొక్కాడు.

ఆమె నరాలన్నీ జివ్వుమన్నాయి.

అతని చెయ్యిమీద ఆమె చెయ్యి పడింది.

ఆ చేతి నలాగే గట్టిగా అదుముకుంటూ అతని కళ్ళలోకి చూసిందామె

జగన్నాథం ముందుకి ఒంగాడు.

ఆమె పెదవుల్ని అందుకున్నాయి అతని పెదవులు

సుందరమ్మ ఆవేశంతో రెండు చేతులా అతన్ని చుట్టి తన మీదికి లాక్కుని అదుముకుంది.

"లైటు" అన్నాడు జగన్నాథం.

"తీసెయ్యండి" అంది సుందరమ్మ కళ్ళు మూసుకుని.

లైటు తీసేశాడు. అతను.

• • •

లైటు వెలిగింది.

జగన్నాథం లేచి సర్దుకుని ఆ మంచం మీదే ఒక పక్క కూర్చున్నాడు. తృప్తిగా సుందరమ్మ వైపు చూస్తూ

సుందరమ్మ కొంచెం సర్దుకుని అలా పడుకునే వుంది అలసిన మొహంతో.

ఇంతలో మెట్లెక్కి ఎవరో వస్తున్నటయింది

సుందరమ్మ దిగ్గున లేచి. మంచంమీదే మరోవార కూర్చుంది,

"నేను చెప్పినట్టు రోజుకి మూడు సార్లు ఆ మందే వాడుతూండండి" అన్నాడు జగన్నాథం.

ఇంతలో ధర్మారావు ఆ గదిలో అడుగు పెడుతూ "హల్లో డాక్టర్ ఎంతసేపయింది మీరొచ్చి!" అంటూ కుర్చీలో కూలబడ్డాడు షర్టు గుండీలు విప్పుకుంటూ,

"ఇప్పుడే వచ్చాను. మీ మిసెస్‌కి ఆ మందే కంటిన్యూ చెయ్యండి. కఫం యింకా లంగ్స్‌లో వుంది" అంటూ లేచాడు జగన్నాథం.

"మళ్ళీ రేపు వస్తారు కదూ" అన్నాడు ధర్మారావు.

"అవసరం వుంటే కబురు చెయ్యండి వస్తాను."

"ఇదేదో తగ్గిందాకా మీరే వచ్చి చూసి వెళుతూండండి ప్లీజ్. కబురు చెయ్యడానికి నేనే రావాలి. రాత్రి పగలూ ఇలా ప్రాక్టీసుతో తీరిక వుండటంలేదు."

"సరే. రేపొస్తాను."

జగన్నాథం వెళ్ళిపోయాడు

ధర్మారావు లేచి సుందరమ్మ దగ్గర కెళ్ళాడు.

భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.

"ఉండండి. కాఫీ తెస్తాను" అని ఒడుపుగా తప్పించుకుని ఆ గదిలోంచి వెళ్ళిపోయింది సుందరమ్మ.

"ఎన్నాళ్ళయింది ఈ రకంగా?" అంది లేడీ డాక్టరు పద్మజ ఎగ్జామినేషన్ రూములోంచి బయటకు వస్తూ.

"దాదాపు ఆర్నెల్లయింది ఒక్కొక్కసారి పదిహేను రోజులూ ఒక్కొక్కసారి రెండు నెలలూ యిలా ఆలస్యమవుతూంది" అంది తల వంచుకుని పద్మజ వెనకే వస్తున్న రాగిణి

"ఫరవాలేదు నేను చెప్పినట్టు చెయ్యి మందులు రాపిస్తాను తినుకుంటూండు" అని చెప్పి ఒక కాగితంమీద ఏవో మందులు రాసి యిచ్చింది.

"థాంక్స్ చాలా శ్రమ యిచ్చేను నీకు" అంది రాగిణి తెల్లబట్టల్లో అందమైన తన స్నేహితురాలిని చూస్తూ

"నెవర్ మైండ్ యిట్స్ మై డ్యూటీ" అంది పద్మజ రాగిణి వంక ఆప్యాయంగా చూస్తూ.

• • •

"విన్నావా సుందరమ్మా. మీ అమ్మాయమ్మ కూతురు రాగిణి లేదూ. మొన్న విశాఖ వెళ్ళినప్పుడు లేడీ డాకరు దగరికెళ్ళిందట." అంది రంగమ్మ రహస్యంగా

"దానికి అలవాటేనే మొగుడుపోయినా ఆ కులుకూ ఆ షోకూ చూస్తుంటే తెలియడంలేదూ. దాని తోడు మగాళ్ళ మధ్య ఉద్యోగం. లేడీ డాకరు దగ్గరికెళ్ళకపోతే యెలా గడుస్తుంది. ఏమైనా ఆపరేషనూ గట్రా చేయించుకుందేమో." అంది సుందరమ్మ కసిగా.

• • •

సుందరమ్మ మాటలు అనుకోకుండా పెరట్లో. తన చెవులో పడిందగ్గర్నించి రాగిణి మనసు మనసులో లేదు

ఆ రాత్రి గుండెలోంచి పెలుబికి వస్తూన్న దుఃఖాన్నాపుకుంటూ నిద్రపోతున్న యిద్దరు పిల్లల్ని దగ్గరకు లాక్కుంది పాపం రాగిణి. ★

వార్తలకు, వ్యాఖ్యలకు

"ఆంధ్రజ్యోతి"

దినపత్రిక చదవండి.

దీపావళి శుభాకాంక్షలు

లైన్, హాఫ్‌టోను మరియు
కలర్‌బ్లాకులకు
రబ్బరుస్టాంపులకు
స్వతంత్ర ఎంటర్‌ప్రైజెస్
గాంధీనగరం
విజయవాడ-520003.
గ్రామ్సు: "SWATANTRA"
ఫోన్-76334.

అందమైన
ప్రింటింగు టైపులకు
ప్రింటింగు ఫర్నిచరుకు
స్వతంత్ర టైపు ఫౌండ్రి
రామచంద్రనగర్
విజయవాడ-520008.
ఆఫీసు: గాంధీనగరం; విజయవాడ-520003
ఫోన్-73963-76334 P.P.